4 పేజీలు 7 నయా పైసలు ANDHRA JANATHA HYDERABAD Regd No: H 634

ఆంధ్రజనత

హైద్రాబాద్, శుక్రవారం 6-11-1959 సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం సంపుటి 5 సంచిక 131

కండ్లుచెదిరే వస్తువుల గొప్ప వేలం అమ్మకం

ఆబిడ్ రోడ్‌లోనున్న మూసా బిల్డింగ్స్‌లో 8-11-1959 ఆదివారం నాడు దిగువ తెల్పిన సామాన్లు వేలం వేయబడును. కూలింగ్ వుపరాతన చైనా, పాలరాయి, కంచు విగ్రహాలు, ఫ్రాన్స్, క్లాక్, గ్లాస్-ఇ. పి. వేర్, చాండిలీస్, బట్టలు, ఇంగ్లీషు, పెర్షియన్ తివాళీలు, డ్రెస్, ఇనుప సేఫ్‌లు, ఎలక్ట్రిక్ పంకాలు మొదలైనవి.

నవంబర్ 6, 7 తేదీలలో వీటిని చూచుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనర్స్

ఫ్రాంక్: మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్, ఫోన్: 4849

తండ్రి — కొడుకూ తల్లి — కోడలూ అందరూ చదివి ఆనందించ గలిగే

గీతా తాత్పర్య బోధిని

శ్రీ అనుమాల రామశర్మ ప్రణీతము

20 చిత్రపటములతో 3 రు

రాయలు అండ్ కో, మద్రాసు-1

సరిహద్దుల రక్షణలో బలప్రయోగానికి ఆస్కారం లేకపోలేదు

విదేశ సైనిక సహాయాన్ని కోరటం మాత్రం జరగదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

ఇటీవలి సంఘటనలు చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షకు నిదర్శనమని ప్రకటన

"ఇండియా విదేశాంగ విధానం సర్వ విధాలా సమర్థనీయం"

న్యూఢిల్లీ, నవంబర్ 5

చైనాతో సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిన అవసరాన్ని ప్రధాని నెహ్రూ నేడు పునరుద్ఘాటించారు. అయితే (చైనా ఆక్రమించుకొన్న) భారత భూభాగాలను తిరిగి స్వాధీన పరచుకోవటానికి అవసరమైతే బల ప్రయోగానికి ఆస్కారం లేకపోలేదని ప్రధాని అన్నారు.

ఇటీవల ఎన్నడూ జరగనంత పెద్ద పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ నెహ్రూ ఆలివర్ క్రాంవెల్ సూక్తిని ఉల్లేఖించి దేశం "రాయబార విధానాలను విశ్వసిస్తూనే తన జాగ్రత్తలో తాను ఉండాలని" అన్నారు.

90 నిమిషాల సేపు సాగిన విలేఖరుల గోష్ఠిలో సుమారు 75 నిమిషాల సేపు ప్రధాని చైనా, ఇండియా సరిహద్దు వివాదాలకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. కాని సరిహద్దు ప్రాంతాలలో అత్యవసరమైన రోడ్ల నిర్మాణంపై పర్యవేక్షణ జరిపే బాధ్యత, అవసరమైతే వాటి నిర్మాణం కూడా సైన్యం వహించాలనిఅదేశాలిచ్చామన్న విషయం తప్ప ఇంకే సమాచారము వెల్లడించలేదు.

ఐసెన్‌హోవర్‌తో చర్చలు

సరిహద్దు సమస్య నిస్సందేహంగా చాలా పెద్ద సమస్యే గనుక అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ వచ్చే నెలలో ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనతో జరిపే చర్చలలో దీని ప్రస్తావన కూడా తప్పక వస్తుందని ప్రధాని అన్నారు. చైనా ఆక్రమించుకున్న ప్రాంతాలను తిరిగి స్వాధీన పరచుకోటానికి సైనిక చర్యలు గైకొనటానికి, విదేశ సైనిక సహాయం స్వీకరించటానికి ఆస్కారమే లేదంటారా అని విలేఖరులు పదేపదే అడిగే ప్రశ్నలకు సమాధానమిస్తూ భవిష్యత్తు గురించి నేనేమీ చెప్పలేనన్నారు అయితే సైనిక సంధులను కుదుర్చుకోటానికి మాత్రం ఆస్కారం లేదని ప్రధాని అన్నారు. ఇండియా విదేశాంగ విధానాన్ని ఆయన మరోసారి సమర్థించారు. చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్ష సరిహద్దులపై చైనా చర్యలకు అంతర్జాతీయ కమ్యూనిజంతో సంబంధం లేదని గత రెండు వేల సంవత్సరాలలో అనేక సార్లు చైనా ప్రదర్శించిన సామ్రాజ్య విస్తరణకాంక్షే దీనికి కారణమని ఆయన అన్నారు. సరిహద్దు రక్షణకు తీసుకోబోయే సైనిక చర్యల గురించి చర్చించటానికి ఆయన నిరాకరించారు. విదేశాల నుంచి సైనిక సహాయం కోరటాన్ని ఆయన నిరసించారు. కర్ర చేతిలో పుచ్చుకొని అణుబాంబుకు వ్యతిరేకంగా పోరాడటానికి సిద్ధపడే మానసిక స్థైర్యం అవసరమని ఆయన అన్నారు. "పర్వత శిఖరాలలో సైనిక చర్యలు గైకొనటానికి విదేశ సహాయం అర్థించాలని మీరు సలహా ఇవ్వగలరా? ఆ చర్యలు భారత సైనిక దళాలే గైకొంటాయి సమర్థవంతంగా గైకొంటాయి" అని ఆయన అన్నారు.

ప్రతి అంగుళం మేర భూభాగాన్ని రక్షించటానికి చర్యలు గైకోవాలన్న సలహాను తృణీకరిస్తూ ప్రధాని ఏదో చిన్న సరిహద్దు సంఘర్షణ మాత్రమే కాక పెద్ద సంఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉన్నప్పుడు మనం అనుసరించే తంత్రాంగం మరో విధంగా ఉండాలని, సైన్యాన్ని అక్కడక్కడ చెదురుగా ఉంచటం కాక వాటిని సదుపయోగం చేసుకోవాలని ప్రధాని అన్నారు.

విదేశాంగ విధానం సమర్థనీయం

సరిహద్దులపై చైనా చర్యలవల్ల ఇండియా విదేశాంగ విధానానికి విఘాతం కల్గినదని చండీగఢ్ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాని వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రస్తావించి విదేశాంగ విధానం విషయంలోను, లడక్‌లో మనం కోల్పోయిన భూభాగాన్ని తిరిగి స్వాధీనపరచుకొనే విషయంలోను ఏం చర్యలు తీసుకొన్నారో ఒక విలేఖరి తెలుసుకోగోరారు.

సమాధానమిస్తూ ప్రధాని లడక్‌లో ప్రాంతాన్ని తిరిగి స్వాధీనపరచుకొనటానికి తీసుకోవలసిన చర్యలను నిర్ణయించవలసినది రక్షణ దళాలని, ఆ చర్యలను ఇక్కడ వెల్లడించటానికి అవకాశం లేదనే విషయం సుస్పష్టమని ప్రధాని అన్నారు.

సరిహద్దు సంఘర్షణలనే వాటికి-అవి ఎంత తీవ్రమైన వైనాసరే-యుద్ధం అనే దానికి చాలా భేదమున్నదని గుర్తించాలని ప్రధాని అన్నారు. ఇవి రెండూ వేర్వేరు వర్గాలకు చెందినవి ఒక దానిని మరో దానితో కలపరాదు. ఎందుకంటే వాటి పరిణామాలు వేర్వేరుగా ఉంటాయి. ఈ విషయం కొంతవరకు రాజకీయ సంబంధమైనదే అయినప్పటికీ ప్రధానంగా సైనిక సమస్య అని ప్రధాని అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: "మన విదేశాంగ విధానానికి సంబంధించినంత వరకు చైనా విషయంలో అది కొంత దెబ్బతిన్నా, యూరప్, అమెరికా దేశాలలో, ఒక్క చైనా తప్ప ప్రపంచమంతటా ఇటీవల జరిగిన సంఘటనల వల్ల అది ఎంతో ప్రశంసలను పొందినది. గత కొన్ని నెలలలో కృశ్చేవ్ అమెరికా వెళ్ళారు. అమె

(మిగతా 4వ పేజీలో)

మతి లేని మాట!

న్యూఢిల్లీ, నవంబర్ 5

సరిహద్దు రక్షణ గురించి మాజీ సర్వసేనాధిపతి జనరల్ కరియప్ప ఇటీవల ఇచ్చిన సలహాలపట్ల ప్రధాని నేడు విస్మయాన్ని ప్రకటించి, ఇలా అన్నారు: "ఆయన వ్రాస్తున్న విషయాలన్నీ చూచి నాకు చాలా ఆశ్చర్యం కల్గుతున్నది. దానిలో ఇసుమంతైనా అర్థం లేదు. అదే నాకు విస్మయాన్ని కల్గిస్తున్నది."

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తున్న ప్రధానిని కరియప్ప సలహాలపై వ్యాఖ్యానం చేయవలసినదిగా కోరారు.

ప్రధాని ఇలా అన్నారు: "జనరల్ కరియప్ప మతి చలించినట్టు కనిపిస్తున్నది."

ఒక విలేఖరి: "అది మీరు ఎప్పుడు కనిపెట్టారండి?" (పెద్దగా నవ్వులు)

కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తిరిగి ఇందిరా గాంధీ

ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 5

కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీమతి ఇందిరా గాంధీ తిరిగి ఎన్నుకోబడటం సంభవమనే వార్తపై వ్యాఖ్యానం చేయవలసినదిగా నేడిక్కడ పత్రికా విలేఖరులుప్రధాని నెహ్రూను కోరినప్పుడు ఆయన ఈ విధంగా అన్నారు: "అలాటి ఆలోచనను ఆమె (శ్రీమతి ఇందిరా గాంధీ) హర్షించదని నాకు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసినది."

ఖైదీల విడుదల విషయంలో చైనా మొండి వైఖరి

న్యూఢిల్లీ, నవంబర్ 5

గత అక్టోబర్ 21 వ తేదీన లడక్ సరిహద్దు సంఘటనలో మరణించిన భారతీయ సైనికుల ఖైదీలను ఒప్పగించే విషయమై ఇండియా అభ్యర్థనకు చైనా పంపిన సమాధానం చాలా అసంతృప్తికరంగా ఉన్నట్టు ఇక్కడ భావించబడుతున్నది.

ఖైదీలను, మృతుల కళేబరాలను ఎక్కడ, ఎప్పుడు అప్పగించాలనే విషయాన్ని చైనీస్ ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తూనే ఉన్నదట.

చైనీస్ ప్రభుత్వం ఈ సమస్యను నానా పెడతున్నదని విశ్వసనీయ వర్గాల వారు తెలియజేసారు.

అక్టోబర్ 26 వ తేదీన చైనా సంఘటనకు పిన్నటి దినం ఇండియా సమాధానం పంపినది. చైనీస్ ప్రభుత్వం దీని ఉద్దేశం గురించి విదేశాంగ కార్యాలయానికి విశదీకరించారు.

శ్రీ అల్లూరి

హైద్రాబాద్, నవంబర్ 5

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు హైద్రాబాద్ వచ్చారు. నవంబర్ 8 వ తేదీ నాడు జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నాటికి ఆయన తిరిగి ఢిల్లీ వెడతారు.—మా. వి.

యుగోస్లావియా ప్రతినిధి వర్గం

బొంబాయి, నవంబర్ 5

సోషలిస్టు ఉద్యమం రజతోత్సవ సమావేశంలో పాల్గొనటానికి సర్వోదయ నాయకుడు శ్రీజయప్రకాశ్ నారాయణ్ ఢిల్లీ నుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. ఈ ఉత్సవాలను ప్రజాసోషలిస్టు పార్టీ వారు ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ బోపాలిక్ నాయకత్వంలో ముగ్గురు సభ్యులుకల యుగోస్లావియా ప్రతినిధివర్గం ఒకటి కూడా అదే విమానంలో వచ్చినది.

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గురువారంనాడు జుబిలీహాల్‌లో గృహ నిర్మాణశాఖ మంత్రుల చతుర్థ సమావేశానికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం:

గృహ నిర్మాణ బోర్డు స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

గవర్నర్ వెల్లడి: మంత్రుల సమావేశానికి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, నవంబర్ 5

ప్రత్యేకంగా గృహ నిర్మాణ బోర్డును స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని, వివిధ గృహ నిర్మాణ పథకాల క్రింద ఇళ్ళను నిర్మించే వ్యవహారాన్ని చురుకుగా సాగించడానికి కూడా చర్యలు తీసుకొనడం జరుగుతుందనీ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సచార్ నేడిక్కడ అన్నారు.

వివిధ రాష్ట్రాల గృహ నిర్మాణ మంత్రుల సమావేశానికి శ్రీ సచార్ ప్రారంభోత్సవం చేశారు.

జనాభా వృద్ధి చెందడం, త్వరిత గతిలో పరిశ్రమాభివృద్ధి మొదలగు విషయాల వల్ల గత మూడు దశాబ్దాలలోనూ గృహ వసతి సమస్య తీవ్ర సమస్య అయిందని ఆయన అన్నారు గత దశాబ్దంలో అధిక సంఖ్యలో నిర్మించబడిన ఇళ్ళు కూడా ఆయన అన్నారు.

పల్లె ప్రాంతాల నుంచి ఉద్యోగాల కొరకు ప్రజలు పట్టణ వాసాలకు విశేషంగా వలస వస్తున్నారనీ, పట్నాలలో వివిధ రకాలైన పౌర సౌకర్యాలు సులువుగా అందుబాటులో ఉండడంవల్ల కూడా ఈ వలసను ప్రోత్సహిస్తున్నదనీ ఆయన వెల్లడించారు. ఇటువంటి ముఖ్య సమస్యకు ప్రభుత్వాలు ప్రాధాన్యత నివ్వటం సహజమనీ, తృతీయ ప్రణాళికలో కూడా ఈ సమస్యకు తగినంత ప్రాధాన్యత లభించడం సాధ్యమేనా అని అనిపిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజలు, సహకార సంస్థలు, ప్రభుత్వాలు కొన్ని సంవత్సరాల పాటు ఈ విషయంలో సమిష్టిగా కృషి చేయడం అవసరమని కూడా ఆయన అన్నారు

గ్రామ ప్రాంతాలలో గృహ సమస్య కూడా క్లిష్టమైనదేననీ, ఆప్రాంతాలలో రాయి, సున్నం ఉపయోగించి గృహ నిర్మాణానికి పూనుకుంటే బాగుంటుందనీ ఆయన అన్నారు.

గ్రామాలలో మంచినీటి సౌకర్యం, విద్యా సౌకర్యాలు, చిన్న పరిశ్రమల వల్ల ఉద్యోగ సౌకర్యాలు కలుగజేస్తే పట్నాలకు గ్రామీణులు తరలి వచ్చే సమస్య పరిష్కారం కావచ్చని శ్రీ సచార్ సూచించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో గృహనిర్మాణ కార్యక్రమాలకు తగినంత ప్రాధాన్యత ఇవ్వబడిందనీ, వివిధ పథకాల క్రింద, ప్రత్యేకించి సహకార రంగంలో గృహ నిర్మాణ కార్యక్రమాలు సంతృప్తికర రంగం సాగుతున్నాయని శ్రీ సచార్ వెల్లడించారు తక్కువ ఆదాయాల వారికి ఉద్దేశించబడిన గృహనిర్మాణ పథకం ప్రజాదరణను పొందిందనీ ఈ పథకాన్ని భారీఎత్తున అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆతృతతో ఉందనీ శ్రీ సచార్ వివరించారు.

జంట నగరాల పరిస్థితి

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి రాజధాని కర్నూలు నుంచి హైద్రాబాదుకు మారడం వల్ల జంట నగరాలలో ఇళ్ళ కొరత తీవ్రమైందని శ్రీ సచార్ అన్నారు. తక్కువ ఆదాయాలు కల వారి గృహావసరాలను గురించి జరిపిన పరిశోధనల ఫలితంగా కనీసం మరో కోటి రూపాయలైనా ఈ పథకం క్రింద అవసరమని తేలిందని ఆయన అన్నారు. ఈ విషయంలో ఈ సొమ్మును అదనంగా కేటాయించమని. కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించామని, వారి సమాధానం కొరకు చూస్తున్నామనీ శ్రీ సచార్ వెల్లడించారు.

హైద్రాబాద్ ముంపుబంజ

ప్రారంభంలో ఆంధ్రప్రదేశ్ సహకార శాఖా మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ స్వాగతోపన్యాసాన్ని స్తూ 1951 లో ఉన్న ఇళ్ళ కొరతకు రెట్టింపు కొరత 1961 లో ఉండగలదని అంచనా వేయబడ్డట్టు వెల్లడించారు. ఈ సమావేశం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఇళ్ళ కొరతను నివారించడానికి తగు మార్గాలు సూచింపబడగలవని తాను ఆశిస్తున్నానని అన్నారు.

ప్రణాళికా బద్ధంగా గృహ నిర్మాణాలను సాగించడంలో హైద్రాబాద్

(మిగతా 4వ పేజీలో)

పంచాయతీ సమితి ఎన్నికలలో కాంగ్రెస్ విజయం

శ్రీ వి. బి. రాజు ప్రకటన

హైద్రాబాద్, నవంబర్ 5

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఎన్నికలు పూర్తయిన పంచాయతీ సమితులు ఎక్కువ భాగం కాంగ్రెస్ పార్టీ వైపుమైనాయి.

వివిధ బ్లాక్ సమితులలో కాంగ్రెస్ పక్షాల ఏర్పాటుకు గాను ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధులను నియమించినది.

పంచాయతీ సమితుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చిన రాష్ట్ర ప్రజలకు ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. బి. రాజు నేడు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేసారు.

బ్లాక్ ప్రాంతాలు కానిచోట్ల పంచాయతీ సమితుల విషయంలో పార్టీ ఇక శ్రద్ధ వహిస్తుంది.

గృహ నిర్మాణానికి స్థల సేకరణ

కేంద్ర ప్రభుత్వ నూతన పథకం: శ్రీ కె. సి. రెడ్డి వివరణ

హైద్రాబాద్, నవంబర్ 5

భవిష్యత్తులో గృహ నిర్మాణానికి ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించిన స్థలాన్ని ముందుగా స్వాధీనం చేసుకుందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశమిచ్చే ఒక నూతన పథకాన్ని కేంద్రం రూపొందించిందని కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

గృహ నిర్మాణ కార్యకలాపాలకు పూర్వంకంటే ఎక్కువ సహాయం కేంద్ర ప్రభుత్వం నుంచి లభించ గలదని కూడా ఆయన హామీ ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం సూచించిన నూతన పథకం వల్ల ఇళ్ళ స్థలాల ధరలు అదుపులో ఉండడమే కాక, అద్దెలు కూడా తగ్గుతాయని ఆయన అన్నారు.

ఈ పథకం వల్ల ఏ ప్రదేశానైనా ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చెయ్యొచ్చునీ, అన్ని తరగతుల ప్రజలకు గృహ సౌకర్యాలు లభిస్తుందనీ ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా ఇళ్ళ స్థలాలను సేకరించి తగిన నష్ట పరిహారాన్ని చెల్లించడానికి ఏర్పాట్లు చెయ్యాలని శ్రీ రెడ్డి వివరించారు.

ప్రత్యేక చట్టాలను చేసే దాకా ఆగకుండా లేకుండా ప్రస్తుతం ఉన్న అధికారాలను వినియోగించుకొని ఈ గృహ నిర్మాణ కార్యక్రమాలనూ, మురికి

(మిగతా 4వ పేజీలో)

వచ్చే ఏప్రిల్‌లో పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం

హైద్రాబాద్, నవంబర్ 5

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెలలో ప్రారంభించ బడుతుందని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడు విలేఖరులకు చెప్పారు.

15 కోట్ల రూపాయల వ్యయంతో గోదావరినదిపై నిర్మించబడనున్న ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణా ప్రాంతంలో సుమారు మూడు లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం అభించగలదని అంచనా.

ఈ పని కోసం ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని ఆ ప్రతినిధి చెప్పారు.

ఎగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు సంబంధించి తొలి కార్యక్రమం ఇప్పుడు జరుగుతున్నది. 6 కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టులో 120 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఆసియా దేశాల మధ్య సమైక్యత అవసరం

కంబోడియా ప్రధాని ప్రకటన

కలకత్తా, నవంబర్ 5

స్వాతంత్ర్యం, శాంతి, స్వేచ్ఛ కాపాడుకొనటం కోసం ఆఫ్రికా, ఆసియా దేశాల మధ్య ప్రస్తుతం మరింత సమైక్యత అవసరమని కంబోడియా ప్రధాని నరోదమ్ సిహనౌక్ నేడు ఇక్కడ అన్నారు

శ్రీ సిహనౌక్ నేడు నామ్‌పెన్ నుంచి ఇక్కడకు వచ్చారు కైరో వెడుతూ ఆయన కొద్ది సేపు ఇక్కడ ఆగారు.

ఇండియా-చైనా వివాదం పరిష్కారం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

అరబ్ రిపబ్లిక్, ఇండియా, యుగోస్లావియా దేశాలలో తాను పర్యటన జరపనున్నట్టు ఆయన వెల్లడించారు.

దేశంలో సోషలిస్టు ఉద్యమ రజితోత్సవం

బొంబాయి, నవంబర్ 5

ప్రస్తుతం దేశాన్ని ఇంటా, బయటా ఎదుర్కొంటున్న ప్రమాదాల దృష్ట్యా ప్రజాస్వామ్యం లోనూ, జాతీయతలోనూ విశ్వాసం ఉన్న పక్షాలన్నీ సమైక్యతతో కృషి చెయ్యడం అవసరమని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ గంగాశరణ్ సిన్హా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

సోషలిస్టుపార్టీ రజితోత్సవాల సందర్భంలో శ్రీ సిన్హా ప్రసంగించారు. సామ్యవాదం, ప్రజాస్వామ్యం అవిభాజ్యాలని కూడా ఆయన వివరించారు.

హిమాలయ ప్రాంతాలలో మనలను ఎదుర్కొంటున్న ప్రమాదం వల్ల భారత దేశపు భద్రత మాత్రమే కాక ఆసియా దేశాల భద్రత కూడా ప్రమాదంలో పడిందనిఆయనఅన్నారు. విదేశ భక్తులైన కొందరు చైనా దండయాత్ర పట్ల ఎటువంటి ఆందోళనను ప్రదర్శించలేదనీ, వారు మరోసారి దేశంలో నుండే స్వాతంత్ర్యానికి ప్రమాదం తెచ్చిపెట్టారనీ శ్రీ సిన్హా విమర్శించారు.

కాన్పూర్‌లో తిరిగి ప్రశాంతత

కాన్పూర్, నవంబర్ 5

రెండు రోజుల దౌర్జన్య కాండ అనంతరం కాన్పూర్ పట్టణంలో ఇప్పుడు ప్రశాంత వాతావరణం వెలకొంటున్నది. ఈ రోజు నగరంలో ఎక్కడా సంఘటనలు జరిగినట్టు వార్తలు రాలేదు.

ఈ రోజు ఉదయం 6 గంటలకు తొలగించబడిన కర్ఫ్యూ నిరోధక చర్యగా 10 గంటల నుంచి తిరిగి అమలు పరచబడింది.

కొన్ని వాడలలో శాంతి సంఘాలు ఏర్పడినవి. కొన్ని రాజకీయ పార్టీల నాయకులు లౌడ్‌స్పీకర్లు కల కారులలో నగర వీధులగుండా తిరుగుతూ ప్రజలను ప్రశాంతంగా ఉండాలని, దౌర్జన్య చర్యలకు దిగరాదని సలహా ఇచ్చారు.

నోబెల్ శాంతి బహుమానం

ఆస్లో, నవంబర్ 5

బ్రిటిష్ పార్లమెంట్‌లో లేబర్ సభ్యుడైన శ్రీ ఫిలిప్ నోయల్-బేకర్‌కు నోబెల్ శాంతి బహుమానం లభించినట్టు నేడు ఇక్కడ ప్రకటించారు.

తాజావార్తలు

న్యూఢిల్లీ, నవంబర్ 5

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఏడు గంటల సేపు సమావేశమైనది. మహారాష్ట్ర నాయకులు శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ సర్‌దేశాయ్ తదితరులు అనుసరిస్తున్న వైఖరిపై ప్రధానంగా చర్చ జరిగినది.

వికారినామ సంవత్సరం
శుక్రవారం, నవంబర్ 6, 1959
కార్తీక శుద్ధ షష్ఠి
షష్ఠి మ॥ 2-50 పూ. పా. ఉ॥ 6-30
ఉ. పా. తె॥ 5-10
వర్జ్యం మ॥ 2-4 మొ॥ 3-34 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు: 4950

శుక్రవారం, నవంబర్ 6, 1959

రాష్ట్ర తృతీయ ప్రణాళిక

ఆంధ్రప్రదేశ్ తృతీయ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన వివిధ విషయాలపై మొన్న నగరంలో జరిగిన అఖిల పక్ష సంఘ తొలి సమావేశంలో స్థూలంగా చర్చ జరిగింది. సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు తృతీయ ప్రణాళికా కాలంలో సాధించ వలసిన లక్ష్యాల విషయంలో తమ అభిప్రాయాలను వివరించారు.

అఖిల పక్ష సంఘ తొలి సమావేశానికి ముందు రాష్ట్ర తృతీయ ప్రణాళిక ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసినట్టు వార్తలు వచ్చినవి. అధికారికంగా ప్రణాళిక ముసాయిదా ప్రచురించ బడలేదు కాని, దాని వివరాలు పత్రికలో పడ్డాయి.

అఖిల భారత స్థాయిలో తృతీయ ప్రణాళిక పెట్టుబడి వ్యయం, మున్నగు విషయాలు నిశ్చయింప బడలేదు కనుక, రాష్ట్ర తృతీయ ప్రణాళిక అంచనాల విషయంలో ఇద మిద్దంగా ఏమీ చెప్పజాలమని ముఖ్యమంత్రి అన్నారట. అయితే, ప్రస్తుతానికి (అంటే తాత్కాలికంగా) 485 కోట్ల పెట్టుబడి వ్యయంతో రాష్ట్ర తృతీయ ప్రణాళికను తయారు చేసినట్టు తెలియ వచ్చింది. రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలో తలపెట్టిన వ్యయం 175.74 కోట్లు. ద్వితీయ ప్రణాళికా కాలంలో కంటె తృతీయ ప్రణాళికా కాలంలో దేశం మొత్తం మీద అభివృద్ధి పథకాలకు రెండు రెట్లు ధన వ్యయపరచ దలచుకొన్నారన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటే, రాష్ట్ర తృతీయ ప్రణాళిక వ్యయ ప్రమాణం చాలా హెచ్చుగా కనిపించ వచ్చు. అయితే, ఈ సందర్భంలో ఒకటి రెండు విషయాలను దృష్టిలో ఉంచుకోవాలి. ప్రభుత్వం సూచించిన వ్యయ ప్రమాణంలో 160 కోట్లు ద్వితీయ ప్రణాళిక పథకాలను కొనసాగించటానికి వినియోగించవలసి ఉంటుంది. ఇది పోతే, కొత్త పథకాలకు మిగిలేది సుమారు 300 కోట్లు మాత్రమే. అతి గడ్డుగా పరిణమించిన ఆహార సమస్య పరిష్కారం విషయంలో ఆంధ్ర ప్రదేశ్ నిర్వర్తించ వలసిన బాధ్యత దృష్ట్యా నేమి, తదితర ప్రత్యేక కారణాల దృష్ట్యా నేమి, తృతీయ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచక తప్పదు. ఆహారోత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ అమోఘంగా కృషి చేసిందని, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసార్హంగా పని చేస్తున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇటీవల మెచ్చుకొన్నారు. కొత్త ఇరిగేషన్ పథకాలను అమలు పరచటం ద్వారానూ, వ్యవసాయ పద్ధతులను అభివృద్ధి పరచటం ద్వారానూ ఆహారోత్పత్తిని 98 లక్షల టన్నుల వరకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం. అంటే ద్వితీయ ప్రణాళికాంతం నాటికి సాధించే ఉత్పత్తి ప్రమాణం కంటె 27 లక్షల టన్నులు ఎక్కువన్న మాట. ఇదిగిన ప్రోత్సాహం ఉండాలి కాని, ఈ లక్ష్యాన్ని సాధించటం ఆంధ్రులకు కష్టసాధ్యం కానే కాదు. అభివృద్ధి కృషి సర్వతోముఖంగా సాగుతున్నప్పుడే అన్ని రంగాలలోను ప్రజలు సమధికోత్సాహంతో ముందంజ వేస్తారు. దురదృష్ట వశాత్తు, ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి విషయంలో చాలా వెనుకబడి ఉన్నది. తృతీయ ప్రణాళికలో నైనా ఈ లోటును సరిదిద్దడం అత్యవసరం. రాష్ట్ర తృతీయ ప్రణాళిక ముసాయిదాలో పారిశ్రామికాభివృద్ధికై 57 కోట్లు కేటాయించినట్టు వినికిడి. కాని ఈ మొత్తం చాలా స్వల్పమని చెప్పకతప్పదు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం న్యాయంగా వ్యవహరించటం లేదన్న అపవాదు తొలగే రీతిని కేంద్ర ప్రభుత్వం తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను ప్రోత్సహించ గలదని ఆశిస్తున్నాం.

ఆచార్య కురుగంటి

ప్రఖ్యాత సాహితీ వేత్త, పండితుడు, విమర్శకుడు ఆచార్య కురుగంటి సీతారామయ్యగారు చనిపోయారన్న వార్త ఎంతైనా విచారం కలిగిస్తున్నది.

ఆంధ్ర దేశంలోని బహు కొద్ది మంది విమర్శకుల్లో శ్రీ సీతారామయ్యగారు ఒకరు. 'నవ్యాంధ్ర సాహిత్య విధులు, అనే గ్రంథం ద్వారా ఆంధ్ర దేశం అంతటికీ ఆయన చిర పరిచితులు.

శ్రీ సీతారామయ్యగారు సాహిత్యాన్ని నిజంగా ఆరాధించిన వ్యక్తి. మంచిమేధావి, ఉత్సాహపరుడు. తెలంగాణా రచయితల్లో అనేక మందికి మార్గదర్శి.

ప్రత్యేకించి యువరచయితలెందరికో ఆయన ప్రోత్సాహం ఇచ్చాడు. సాహితీ సంస్థలకు అధ్యక్షత వహించటమేగాక పారిభాషిక పదకోశానికి సంబంధించి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంఘంలో ఆయన కూడా ఒక సభ్యుడు.

శ్రీ సీతారామయ్యగారు పరిశోధకులుగా కూడా ఎంతో పేరు గాంచారు. తంజావూరు లైబ్రరీలో పరిశోధకుడుగా పనిచేసి ఆయన రచించిన "తంజాపురాంధ్ర నాయక రాజుల చరిత్ర" ఎంతో విశిష్టమైనది.

అటువంటి వ్యక్తి నూరేళ్లు కూడా నిండకుండా మనల్ని విడిచి వెళ్లిపోవటం ఎంతైనా విచారకరం. తెలుగు దేశంలోని సాహిత్య పరులకేగాక, సాహిత్య వికాసాన్ని అభిలషించే వారందరికీ నిజంగా ఇది విషాద వార్త.

జపాన్‌కు ఉప్పు ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 3

1960 ఆరంభం నుంచి 15 నెలల కాలంలో 4.5 లక్షల టన్నుల ఉప్పును ఎగుమతి చేయటానికి ఇండియా నేడు జపాన్‌తో ఒడంబడిక కుదుర్చుకొన్నది.

రాష్ట్ర తృతీయ ప్రణాళిక

ముసాయిదా పథకం వివరాలు

హైదరాబాద్, నవంబర్ 4

485.86 కోట్ల రూపాయల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక ముసాయిదాను ప్రభుత్వం రూపొందించింది. ఈ వ్యయంలో ద్వితీయ ప్రణాళికా కాలంలో ఇంకా పూర్తి కాకుండా ఉన్న పథకాలను పూర్తి చేయడానికి సుమారు 160 కోట్లు ఖర్చు అవుతుందట ముసాయిదాలో వివిధ పద్దుల క్రింద జరిగిన కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి. వ్యవసాయం: 90.16 కోట్లు, ఇరిగేషన్ 120.32 కోట్లు, విద్యుచ్ఛక్తి 90.33 కోట్లు, పరిశ్రమలు 57.02 కోట్లు, రవాణా సౌకర్యాలు 25.62 కోట్లు, సమాజ సేవా కార్యక్రమాలు 95.85 కోట్లు, ఇతర విషయాలు 6.52 కోట్లు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఆహారోత్పత్తి లక్ష్యం 97.81 లక్షల టన్నులు అంటే ద్వితీయ ప్రణాళిక ఉత్పత్తి కంటే 27.17 లక్షల టన్నులు ఎక్కువ. దాదాపు ఉత్పత్తి 68 లక్షల టన్నులు, ప్రతి ఉత్పత్తి 35 వేల బేళ్లు తృతీయ ప్రణాళిక లక్ష్యాలుగా నిర్ణయించబడ్డాయి.

నీటి పారుదల ప్రాజెక్టుల క్రిందఉన్న భూమిలో సుమారు లక్ష ఎకరాల భూమిని చదును చేయడం, మరో 120 వేల ఎకరాల భూమిని సాగులోకి తీసికొని రావడం కూడా తృతీయ ప్రణాళికలో జరుగుతుంది.

మైనర్ ఇరిగేషన్ పథకాల వల్ల మొత్తం 8 లక్షల ఎకరాలను సాగు చెయ్యాలని కూడా సంకల్పించబడింది.

పశుగణాభివృద్ధి

పశుగణాభివృద్ధికి కూడా తృతీయ ప్రణాళికలో ప్రాముఖ్యం ఇయ్యబడింది. 70 పశుచికిత్సా కేంద్రాలను, మరో 70 చిన్న తరగతి చికిత్సా కేంద్రాలను, 200 ప్రథమ సహాయ చికిత్సా కేంద్రాలను తృతీయ ప్రణాళికా కాలములో స్థాపించబడతాయి. పాడి కేంద్రాలను అభివృద్ధిచేసి ప్రత్యేకించి పట్టణ ప్రాంతాలకు పాల సరఫరా అధికం చేయడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. చేపల ఉత్పత్తిని, మార్కెటింగ్‌ను అభివృద్ధి చేయడానికి 250 యాంత్రిక నావలు, 20 వేళ్లను సరఫరా చేయాలని ప్రణాళికలో ఉద్దేశించబడింది. మంచు గడ్డను తయారు చేసే 2 యంత్రాగారాలు, చేపలను ఆహార పదార్థంగా తయారు చేసే యంత్రాగారం, పార్క్‌లివర్ నూనె కర్మాగారం మొదలైన వాటిని ప్రభుత్వం స్థాపిస్తుంది.

30 వేల ఎకరాలలో తోట పంటలను అభివృద్ధి చెయ్యడానికీ, అటవీ ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించడానికి గాను 150 మైళ్ళ రోడ్డు నిర్మాణానికీ, బంతులాలాన్ని శాపాడడానికి తగు ఏర్పాట్లు చేయడానికీ ప్రభుత్వం తృతీయ ప్రణాళికలో ఏర్పాట్లు చేసింది.

కేంద్ర ప్రభుత్వం సూచించిన పథకాలన్నిటినీ ప్రణాళికలో ఇమడ్చవలసి ఉన్నందువల్ల ఇతర పథకాలకు కొద్ది మొత్తం మాత్రమే మిగిలింది. కేంద్ర ప్రభుత్వం సూచించిన పథకాలకు కేంద్రం నుంచి లభించే సహాయం 40 కోట్లు ఉంటుందని అంచనా.

ఆర్థిక వసతులు

ప్రస్తుత దశలో కేంద్రం నుంచి లభించే సహాయాన్ని గురించి నిర్దుష్టంగా తెలియక పోయినా, గతానుభవాన్ని బట్టి ఈ సహాయపు మొత్తం 210 కోట్లుంటుందని అంచనా వేయబడింది. రాష్ట్రం తన స్వంత ఆదాయాల నుంచి ప్రణాళికకు సుమారు 105 కోట్ల రూపాయలు లభ్యం చేయగలదని భావించబడుతున్నది.

సహకార రంగం

సహకార సంఘాల సభ్యుల సంఖ్యను 50 లక్షలకు అభివృద్ధి చెయ్యడం, 50 ప్రైమరీ మార్కెటింగ్ కేంద్రాల నిర్మాణం, 7 జిల్లా మార్కెటింగ్ కేంద్రాల నిర్మాణం, గ్రామ ప్రాంతాలలో 2000 గిడ్డంగుల నిర్మాణం, 65 ప్రోసెసింగ్ యంత్రాల నిర్మాణం, తలపెట్టబడింది. తృతీయ ప్రణాళికా కాలంలో వివిధ రకాలైన అప్పుల క్రింద 80 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. 1000 సహకార వ్యవసాయ సంఘాలు, వాటికి 250 గిడ్డంగులు నిర్మింపబడతాయి. 1963 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాజాభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం విస్తరింపచేస్తుంది.

ఇరిగేషన్ పథకాలు

తృతీయ ప్రణాళికలో ఇరిగేషన్ పథకాలకుకూడా ప్రముఖ స్థానంఉంది ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నాగార్జున సాగర్ పథకం కాక, మరో 18 కోట్ల వ్యయంతో 57 మధ్య రకం ఇరిగేషన్ పథకాలు అమలుచేయడం జరుగుతుంది. వీటి వల్ల మొత్తం 9 లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగలదని అంచనా. వరద నివారణ పథకాలకు మొత్తం 8 కోట్లు కేటాయించబడింది.

కొత్తగా విద్యుచ్ఛక్తి లభ్యం చేసి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని తీవ్రం చేయడం ప్రభుత్వ విధానం.

రవాణా

కొత్త రోడ్లను నిర్మించడం, ఉన్న రోడ్లను అభివృద్ధి పరచడం మొదలైన వాటికి 15 కోట్ల ఖర్చు అంచనా వేయబడింది. 540 మైళ్ళ రోడ్డుకు తారు వెయ్యడం, 860 మైళ్ళ కంకర రోడ్ల నిర్మాణం, 80 మైళ్ల రోడ్లను సిమెంటు కాంక్రీటు వెయ్యడం, 260 మైళ్ళ రోడ్లకు కంకర వెయ్యడం జరుగుతుంది. రోడ్డు రవాణా సంస్థకు వడ్డీకి 6 కోట్ల రూపాయల అప్పు ఇవ్వబడుతుంది. కాకినాడ, బందర్, వాడరేవు, కృష్ణాపట్నం మైనర్ రేవులను అభివృద్ధి చెయ్యడమే కాక బకింగ్‌హామ్ కాల్వ, నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాల్వలు కూడా పడవ ప్రయాణాలకు అనుకూలంగా ఉండేటట్లు తగు ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుంది.

పరిశ్రమలు

రాష్ట్రం పారిశ్రామికంగా వెనుకబడి ఉందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తగు పథకాలు రూపొందించబడ్డాయి. మొత్తం 57 కోట్ల రూపాయలు పెట్టుబడితో పారిశ్రామిక ప్రణాళికను రూపొందించింది. వీటిలో భారీ, మధ్యతరగతి పరిశ్రమలకు 35 కోట్లు కేటాయించ బడ్డాయి. తీగతాడు కర్మాగారం, స్వేలోప్లేక్షకర్షనీకరణ యంత్రాగారం, వ్యవసాయ పరికరాల కర్మాగారం, హైటెన్షన్ ఇన్సులేటర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల కర్మాగారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

చిన్న తరగతి పరిశ్రమలకు 7 1/2 కోట్లు, పారిశ్రామిక ఎస్టేట్లకు 2 1/2 కోట్లు, చేనేత పరిశ్రమకు 7 1/2 కోట్లు లభిస్తాయి.

6 సహకార పంచదార ఫ్యాక్టరీలు, ఒక సిగరెట్ల ఫ్యాక్టరీ, పళ్లను నిల్వచేసే ఫ్యాక్టరీ, కోల్డుస్టోరేజి యంత్రాగారం, మధ్య తరగతి ఎరువుల కర్మాగారం నిర్మించబడవచ్చు. ప్రభుత్వం పట్టు పరిశ్రమ, కొబ్బరి పీచు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతుంది. పైరేటు రంగంలో గోడ గడియారాలు, బల్ల గడియారాలను తయారు చేసే కర్మాగారం, బల్బులు, ఇండక్షన్ మోటార్లు, డీసెల్ ఇంజన్లు, ట్రాక్టర్లు, సైకిల్, గాసోలీన్ ఇంజన్లు, బట్టలు, టేప్ రికార్డు అసెంబ్లీ, సర్వీస్ మీటర్లు, కాగితం గుజ్జు, కాగితం మొదలైన పరిశ్రమలు స్థాపించ బడతాయి.

సాంఘికాభివృద్ధి

ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం 96 కోట్లు ఖర్చు చేస్తుంది. 6-11 సంవత్సరాల మధ్య వయస్సు కలవారందరికీ నిర్బంధ విద్యా విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. విద్యాభివృద్ధికి కేటాయించిన 85 కోట్ల రూపాయలలో 24 కోట్లు ప్రాథమిక విద్యకు ఖర్చవుతాయి. విద్యార్థి సైనిక దళాలలో మరో 28 లక్షల మంది చేరడానికి ప్రభుత్వం వీలు కలుగ జేస్తుంది. విశ్వ విద్యాలయాల్లో విద్యాభివృద్ధికి 2 కోట్లు కేటాయించబడింది. 180 లక్షలు రాష్ట్రంలోని విద్యాలయాలకు ప్రభుత్వం గ్రాంటుగా ఇస్తుంది. సాంకేతిక విద్యాభివృద్ధికి మరో కోటి రూపాయలు ఖర్చుచేస్తుంది. రాష్ట్రంలో మరో ఇంజనీరింగ్ కాలేజి, రెండు పాలిటెక్నిక్‌లను స్థాపించడం ప్రస్తుత ఓమెట్రిక్ సైన్సు డిప్లొమా కాలేజీని డిగ్రీ కాలేజీగా అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది.

వైద్యసౌకర్యాలు

వైద్య సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం 12 1/2 కోట్లు కేటాయించింది. వైద్యశాలలో పడకల సంఖ్య 8000 దాకా పెంచి, లోకల్ ఫండ్ చికిత్సా కేంద్రాలను రాష్ట్రీయంచేసి వాటిసామర్థ్యం పెంచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. 100 గ్రామీణ చికిత్సా కేంద్రాలను, 800 ప్రాథమిక చికిత్సా కేంద్రాలను ప్రభుత్వం స్థాపిస్తుంది. తిరుపతిలో వైద్య కళాశాలను స్థాపించి ప్రస్తుతం ఉన్న వైద్య సంస్థలకు అవసరమైన సిబ్బందికి శిక్షణ సౌకర్యాలను కలిగిస్తుంది. క్షయ, మలేరియా వంటి వ్యాధుల నిర్మూలనకు 5 కోట్లు ఖర్చు చేస్తుంది. గ్రామ ప్రాంతాలలో మంచి నీటి సరఫరాకు, మురుగు నీటి సౌకర్యాల అభివృద్ధికి 18 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

గృహ నిర్మాణ కార్యకలాపాలకుగాను 18 కోట్లను కేటాయించి వివిధ రకాల పథకాల క్రింద 15 వేల ఇళ్ళను నిర్మించాలని ప్రభుత్వం తలపెట్టింది. కార్మిక సౌకర్యాలకు 8 కోట్లను కేటాయించింది. 2 కార్మిక సంక్షేమ కేంద్రాలు, 10 కార్మిక విద్యా బోధనా కేంద్రాలు 11 పారిశ్రామిక శిక్షణా కేంద్రాలు స్థాపించబడతాయి. ఉద్యోగుల బీమా పథకం క్రింద ప్రభుత్వం 200 చికిత్సా కేంద్రాలను స్థాపిస్తుంది. విముక్త జాతులు, వెనుకబడిన జాతులు, షెడ్యూల్డు తరగతులు మొదలగు వాటికి చెందిన వారి అభివృద్ధికి 9 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.

చిల్లర పద్దుల క్రింద కేటాయించబడ్డ 652 లక్షల రూపాయలను, శాశ్వత సెక్రటేరియట్ భవననిర్మాణం, ఉద్యోగులకు గృహనిర్మాణం, జిల్లాలలో కార్యాలయాల నిర్మాణం మొదలగు కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. 95 లక్షల ఖర్చుతో 10 వేల సామాజిక రేడియో సెట్లను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది.

శిబ్బంది శిక్షణ

తృతీయ ప్రణాళికకు అవసరమైన సిబ్బందిని సమీకరించు కోడానికి మరో వ్యవసాయ కళాశాలను, పశువైద్య కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం ఉన్న శిక్షణా సౌకర్యాలను ప్రభుత్వం వృద్ధిచేస్తుంది.

ప్రజా సహకారం

ప్రజా సహకారాన్ని వివిధ కార్యక్రమాల నిర్వహణలో సమీకరించడానికి జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు బాగా తోడ్పడాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది ఆర్థికాభివృద్ధిలో వివిధ ప్రాంతాలలో సమాజాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తుంది. ఈసిద్ధాంతానికి జిల్లాల ప్రాతిపదికపై కూడా ఆచరణలో పెట్టి వివిధ ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందేటట్లు చేయాలని ప్రభుత్వం అభిలషిస్తున్నది.

కేంద్రప్రభుత్వంసూచించిన పథకాలకు సుమారు 40 కోట్లు ఖర్చు కాగలవని, ద్వితీయ ప్రణాళికా పథకాలను పూర్తి చెయ్యడానికి 160 కోట్లు అవసరమైనందు వల్లనూ తన పథకాల కేటాయింపులలో ప్రభుత్వం ఒత్తిడి పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది.

ప్రణాళికా సలహా సంఘం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులను అభివృద్ధి చెయ్యడానికే కాక, ప్రజలలో ప్రణాళికా భావాన్ని రేకెత్తించడానికి కూడా తగు సూచనలను చేస్తుందని ప్రభుత్వం భావిస్తున్నది.

సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు శ్రీ కురుగంటి అస్తమయం

హైదరాబాద్, నవంబర్ 5

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తాళ పత్ర గ్రంథ పరిశోధకులు, జాతీయ వాది, ప్రముఖ సాహిత్య విమర్శకులు నైన ఆచార్య కురుగంటి సీతారామయ్యగారు నిన్న సాయంకాలం నాంపల్లిలోని తమ స్వగృహంలో మృతి నొందారు.

ఈయన వయస్సు 70 సంవత్సరాలు.

ఈయన ప్రముఖ జాతీయవాది. విద్యాశాఖలో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి సత్యాగ్రహోద్యమంలో చేరారు.

'నవ్యాంధ్ర సాహిత్య విధులు' అనే నిఘంటుక గ్రంథం సాహిత్య విమర్శకుడుగా ఈయనకు ప్రముఖ స్థానాన్ని కల్పించింది. ఆయన రచించిన "తంజాపురాంధ్రనాయక రాజుల చరిత్ర" అన్న విమర్శక గ్రంథం చారిత్రక పరిశోధకుడుగా ఆయనకు ఉత్తమస్థానాన్ని కల్పించింది. దక్కన్ రేడియోలో ఆయన ప్రసంగ రచయితగా కూడా కొంతకాలం పనిచేశారు.

నవ్యసాహితీ సమితికి ఆయన అధ్యక్షులుగా పనిచేశారు. ప్రభుత్వం ఏర్పరచిన పారిభాషిక పదకోశ నిర్ధారణ సంఘంలో ఈయన సభ్యుడు. నాంపల్లిలోని వేమనాంధ్ర భాషానిలయానికి ఈయన ఉపాధ్యక్షులు.

ఈయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

సరిహద్దు ప్రాంతాల రక్షణ

భారత ప్రభుత్వం ఎంతటి త్యాగానికైనా వెనుదీయదని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 4

సరిహద్దుల రక్షణకు భారత ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసిందనీ, ఎంత త్యాగం చేయవలసివచ్చినా భారత భూభాగాలను కాపాడటలో ప్రభుత్వం వెనుకంజ వెయ్యదనీ ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యుల సమావేశంలో స్పష్టం చేశారని తెలుస్తున్నది.

నేడిక్కడ జరిగిన ఈ సమావేశానికి సుమారు 100 మంది పార్లమెంటు సభ్యులు హాజరయ్యారు.

సరిహద్దులలో ఏర్పడిన ఆందోళన కరపరిస్థితిని ప్రభుత్వం పూర్తిగా గుర్తించిందనీ, మాక్ మెహన్ రేఖనూ, లడక్ సరిహద్దునూ రక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలనూ తీసుకోవాలని నిశ్చయించిందనీ శ్రీ నెహ్రూ వివరించారట.

ఈ సరిహద్దుల రక్షణ బాధ్యతను ప్రభుత్వం సైన్యానికి అప్పగించిందనీ, సైనిక శాఖ అవసరమైన చర్యలను తీసుకుంటున్నదనీ ఆయన వివరించారని తెలుస్తున్నది.

దేశ రక్షణ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అనీ, అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో సాధ్యమైన ప్రతి చర్యనూ సైనిక కూటాలతో పొత్తులు పెట్టుకోకుండా తటస్థ విధానాన్ని అవలంబిస్తున్న భారత వైదేశిక నీతిలో ఎటువంటిమార్పు అవసరంలేదని ఆయన నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ విధానాన్ని మార్చుకుంటే భారత ప్రయోజనాలకు హానికలుగడమేకాక, భారత దేశం ప్రవచిస్తున్న సిద్ధాంతాలకు నీళ్లు వదలు కోవలసివస్తుందని ఆయన హెచ్చరించారని తెలుస్తున్నది.

ప్రధాని అహమదాబాద్ పర్యటన

అహమదాబాద్, నవంబర్ 5

మహాకవి నానాలాల్ స్మారక కమిటీ కార్యదర్శి చెప్పిన దానిని బట్టి ప్రధాని నెహ్రూ నవంబర్ 28 వ తేదీన ఒక రోజు కోసం ఇక్కడికి వస్తున్నారని తెలుస్తున్నది.

పూనా పట్టణానికి రాష్ట్రపతి రాక

పూనా, నవంబర్ 5

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఈ రోజు ఉదయం ప్రత్యేక రైలులో ఇక్కడికి వచ్చారు. రైల్వే స్టేషన్‌లో గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్, మేయర్, పార్లమెంటు, శాసన సభా సభ్యులు, ఇతర ప్రముఖులు స్వాగతం చెప్పారు. రాష్ట్రపతి బొంబాయి ఇంజనీరింగ్ గ్రూప్ సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించి రాజ భవన్ వెళ్ళారు. 7 మైళ్ళ దారి పొడుగునా అనేక మంది ప్రజలు రాష్ట్రపతి దర్శనార్థం బారులు తీరి నిల్చున్నారు.

కోరుండ్ గ్రామంలో రాష్ట్రపతి నేడు అంధ బాలికల పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు. ఇంగ్లీషు సంస్కృత శబ్దకోశ ప్రచురణ సభకు అధ్యక్షత వహిస్తారు. రాత్రి 10 గంటలకు ఘట ప్రభ వెడతారు.

పి. టి. ఐ. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా శ్రీ మణి ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబర్ 4

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా శ్రీ ఎ. డి. మణి ఎన్నికైనారు.

అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్న శ్రీ ఉపేంద్రాచార్య శ్రీ మణి పేరును అధ్యక్ష పదవికి ప్రతిపాదించారు.

శ్రీ మహాదేవ్ సింగ్

హైదరాబాద్, నవంబర్ 4

సోషలిస్టు నాయకుడు శ్రీ బి. యస్. మహాదేవ్ సింగ్ బొంబాయిలో జరుగనున్న సోషలిస్టు పార్టీ రజతోత్సవాలలో పాల్గొనడానికి నేడు ఇక్కడ నుంచి బొంబాయి వెళ్ళారు ఈయన 10 వ తేదీన తిరిగి ఇక్కడకు వస్తారు.

నవంబర్ నెలాఖరుకు జిల్లా బోర్డులు రద్దు

జిల్లా పరిషత్తుల నిర్మాణానికి ప్రభుత్వం ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 4

తూర్పు గోదావరి ఏజన్సీ జిల్లా బోర్డు తప్ప రాష్ట్రంలోని మిగిలిన జిల్లా బోర్డు లన్నీ డిసెంబర్ 1 వ తేదీ నాటికి రద్దయి, జిల్లా పరిషత్తులు అవతరించ గలవని ప్రభుత్వం ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

రద్దు కానున్న జిల్లా బోర్డులలో పని చేస్తున్న సిబ్బందిని జిల్లా పరిషత్తులలో కేటాయిస్తారు. కాని పంచాయతీ సమితిలలో కాని, మరో విధంగా కాని ఉపయోగించుకోడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో జిల్లా బోర్డులకు ప్రత్యేకాధికారులు గానూ, తెలంగాణా జిల్లాలలో అధ్యక్షులు గానూ ప్రస్తుతం జిల్లా కలెక్టర్లు వ్యవహరిస్తున్నారు.

స్థానిక పరిపాలనా శాఖ ఇనస్పెక్టర్ జనరల్ సూచనలను దృష్టిలో ఉంచుకొని, జిల్లా బోర్డులలో పని చేస్తున్న సిబ్బందిని నూతన వ్యవస్థలోనికి మార్చడానికి తగు చర్యలు తీసుకొన వలసిందిగా జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరింది.

కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రణాళికా శాఖోద్యోగి కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు జిల్లా పరిషత్తు కార్యాలయానికి బదిలీ చేయబడుతారు.

ప్రస్తుతం జిల్లా కలెక్టర్ క్రింద పని చేస్తున్న ప్రణాళికల అసిస్టెంట్ ఇంజనీర్లు, వారి సిబ్బందీ డిసెంబర్ 1 వ తేదీ నుంచి జిల్లా పరిషత్తుల కార్యాలయాలలో కలిపివేయబడతారు. ఈ అసిస్టెంట్ ఇంజనీర్ క్రింద పని చేస్తున్న సూపర్వైజర్లు, వారి సిబ్బందీ ప్రస్తుతానికి జిల్లా పరిషత్తు కార్యాలయంలో కలిపి వేయబడతారు.

ఈ మార్పుల వల్ల కొంత సిబ్బంది అదనంగా మిగిలితే వారిని పంచాయతీ సమితులకు వాటివాటి అవసరాన్ని బట్టి ఈ మిగిలిన సిబ్బందిని కలెక్టర్ జిల్లా బోర్డులలో పనిచేస్తున్న సిబ్బందిని పూర్తిగా వినియోగించుకొనవలసిన బాధ్యత చట్టం ప్రకారం ప్రభుత్వం పై ఉంది కనుక ఎవరినీ ఉద్యోగం నుంచి తగ్గించడం అన్నది జరగదు.

ప్రస్తుతం జిల్లా బోర్డు కార్యదర్శులుగా ఉన్నవారు జిల్లా పరిషత్తుల ఆఫీసు మేనేజర్లుగా వ్యవహరిస్తారు.

గడియారము రూ.6 లకే



వైన్ సిస్టం వలన 15 జువల్సు గల, 5 సంవత్సరముల గ్యారంటీగల, చేతి గడియారం పొందండి. తపాలఖర్చు రు.1-25 అదనం. ఈ విధానం మా హనీమూన్ సెంటును ప్రచారం చేయడానికి ప్రవేశపెట్టితిమి. ఈపద్ధతి మీకు నచ్చని యెడల డబ్బు వాపసు చేయబడును.

LONDON TRADING AGENCY,
(Ah-3) Jullundur City.

★

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం—తెలంగాణా ప్రాంతంలోని జిల్లాకులలో గ్రామ సేవికల నియామకం-దరఖాస్తులు కావలెను.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా జిల్లాకుల నిమిత్తం 30 మంది గ్రామ సేవికలను ఎన్నిక చేయడానికి గాను అభ్యర్థినుల నుంచి 1-12-1959 వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ప్రస్తుతం జిల్లాకులలో తాత్కాలికంగా గ్రామ సేవికలుగా పనిచేస్తున్నవారు కూడా సర్వీసు క్రమబద్ధమగుటకు అర్హులు కాబట్టి కావడానికి గాను దరఖాస్తులు పెట్టవలెను. ఎన్నిక చేయబడిన అభ్యర్థినులు రాజేంద్రనగర్ లోని గ్రామ సేవికుల శిక్షణ కేంద్రం యొక్క హోం సైన్స్ విభాగంలో 12 నెలల పాటు శిక్షణ పొందవలసి వుంటుంది. ఈ శిక్షణ విజయవంతంగా ముగించిన తరువాత వారు గ్రామ సేవికలుగా నియమించబడతారు.

విద్యా యోగ్యతలు:- హైస్కూల్ ఎస్.సి. పరీక్షలో ఉత్తీ

అన్ని విధములైన రబ్బరు ముద్రలకు
సుందర అండ్ కం.
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్: 5[illegible]
జిల్లా ఆర్డర్లు వి. పి. పి. ద్వారా

సౌకర్య వంతమైన బోర్డింగ్, లాడ్జింగ్ లకు
ది రాయల్ హోటల్
నాంపల్లి రైల్వేస్టేషన్ ఎదుట
హైద్రాబాద్.
For Comfortable BOARDING & LODGING at Moderate Charges
The ROYAL HOTEL
NAMPALLY HYD'BAD-DN.
ఫోన్: 3440, 93[illegible]
(Khan & Sons)

విశాఖపట్నం నీటి సరఫరా పథకం

హైద్రాబాద్, నవంబర్ 4

గంభీరం గెడ్డ జలాశయపు నీటిని కుడి ప్రక్క కాలువ వద్ద ఉపయోగంలోనికి తేవడానికి ఈ పథకం తలపెట్టబడినది. నీరు తగు ఫిల్టర్ల ద్వారా వడబోయబడి, ప్రస్తుతంగల 26 అంగుళాల వ్యాసపు ప్రధాన గొట్టములలోనికి పంపబడుతుంది.

విశాఖపట్నం నీటి సరఫరా అభివృద్ధి (గంభీరం గెడ్డ ద్వారా) పథకానికి రూ 14,50,000 ల అంచనాలను ప్రభుత్వం ఆమోదించినది. ఈ పథకాలను రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలుపు సమ్మతికిలోబడి రూ 3 మోదం ఇవ్వడమైంది.

దామోదర్ ఆనకట్ట

కలకత్తా, నవంబర్ 4

దామోదర్ లోయ ఆనకట్టలలో కడపటి పంచట్ డామ్‌కు ప్రధాని డిసెంబర్ 6వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

పంచాయతీ సమితి ఎన్నికలలో కాంగ్రెస్‌కు అఖండ విజయం

("ఆంధ్రజనత" విలేఖరి)

హైద్రాబాద్, నవంబర్ 5

వరంగల్ జిల్లాలోని మొత్తం 7 పంచాయతీ సమితులలో ఆరింటిని కాంగ్రెస్ స్వాధీన పరచుకొన్నది. ఒక జనగామలో తప్ప కాంగ్రెస్ అభ్యర్థులే వివిధ సమితుల అధ్యక్షులుగా ఎన్నికైనారు. జనగామలో అంతర్విభేదాల కారణంగా కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయాడు.

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నుంచి ప్రతిపక్షాల వారు మూడు స్థానాలు గెల్చుకున్నారు. పాలేరు సమితి అధ్యక్ష పదవికి కాంగ్రెస్ అభ్యర్థి ఒక ఓటు తేడాతో ఓడిపోయాడు. తిరుమాయపాలెంలో కాంగ్రెస్, ప్రతిపక్ష అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చిన కారణంగా లాటరీవేయగా కాంగ్రెస్ ఓడిపోయింది. కల్లూరు బ్లాకు సమితిని కాంగ్రెస్ గెల్చుకొన్నది. కాని పాలేరు, తిరుమాయ పాలెం, వైరా సమితులను కోల్పోయినది.

నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలలో కాంగ్రెస్ విజయ విహారం చేసినది. కరీంనగర్ వివరాలు ఇంకా తెలియ లేదు.

జనగామ తాలూకా లోని కోడకండ్ల పంచాయతీ సమితిలో కోఆప్షన్, అధ్యక్ష ఎన్నికల గురించి కొన్ని చెప్పుకో దగిన విశేషాలు ఉన్నాయి. సమితిలో కాంగ్రెస్‌కు 31 స్థానాలు, కమ్యూనిస్టులకు 8 స్థానాలు మాత్రమే ఉన్నప్పటికీ ఆర్గురు సభ్యుల కోఆప్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఒకడు మాత్రమే గెలిచాడు.

15మంది సభ్యులు విప్‌ను తిరస్కరించి కమ్యూనిస్టులతో చేతులు కలిపిన కారణంగా ఇలా జరిగినది. కాని అధ్యక్షఎన్నికలో మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సోమనరసింహారెడ్డి తిరుగుబాటు కాంగ్రెస్ నాయకుడు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడైన శ్రీ యతి రాజారావును ఓడించాడు. పార్టీలో మెజారిటీ బలాన్ని సంపాదించుకోలేక పోయినందున శ్రీ యతి రాజారావు ఎన్నిక ముందు కాంగ్రెస్‌కు రాజీనామా ఇచ్చిన కమ్యూనిస్టుల సహాయాన్ని కోరారు. అయికప్పటికీ ఆయన లక్ష్యం సిద్ధించలేదు.

పి.సి.సి. వర్గాలు చెప్పినదానినిబట్టి శ్రీయతి రాజారావు రాజీనామా అంగీకరించ బడలేదని తెలుస్తున్నది. బాధ్యతాయుతుడైన సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడంతటి వాడు ఈ విధంగా పార్టీ క్రమశిక్షణను అతిక్రమించటాన్ని పి.సి.సి. తీవ్రంగా నిరసిస్తున్నది. ఆయనను అభిశంసించి, పార్టీ నుంచి బహిష్కరించటం సంభవం.

మూడు రాష్ట్రాలుగా బొంబాయి విభజన

విదర్భ వాణిజ్య మండలి విజ్ఞప్తి

అకోలా, నవంబర్ 4

బొంబాయి రాష్ట్రాన్ని మూడు భాగాలుగా వెంటనే విభజించాలని విదర్భ రాష్ట్ర వాణిజ్య మండలివారు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీకి తంతి పంపారు. బొంబాయి రాష్ట్రాన్ని విదర్భ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగా వెంటనే మూడుగా విభజించాలనేది విదర్భలో అత్యధిక సంఖ్యాకులైన ప్రజల అభిప్రాయంగా వారు ఆ తంతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ అధ్యక్షురాలి వద్దకు రాయబారం పంపదలచినట్లు కూడా వారు సూచించారు.

ఇజ్రాయిల్ లో ఎన్నికలు

కార్మిక పక్షానికి గెలుపు లభించే సూచన

టెల్ అవివ్, నవంబర్ 4

నిన్నటి దినం ఇజ్రాయిల్ లో జరిగిన ఎన్నికలలో ఇంత వరకు జరిగిన ఓట్ల లెక్కింపునుబట్టి మిగతా అన్ని పార్టీల కంటె శ్రీ డేవిడ్ బెన్‌గురియన్ నాయకత్వం వహిస్తున్న మపాయ్ (కార్మిక) పక్షానికి ఎక్కువ స్థానాలు లభించాయి.

ఎన్నికలలో వివిధ సిద్ధాంతాలను ప్రబోధించే 24 రాజకీయ పక్షాలు పాల్గొన్నాయి.

ఓట్ల లెక్కింపు పూర్తి కావటానికి మూడు రోజులు పడుతుంది.

మిగతా అన్ని పార్టీల కంటే ఎక్కువ స్థానాలు లభించినప్పటికీ కార్మిక పక్షానికి ఇంకా మెజారిటీ రాలేదు.

సేలం, నవంబర్ 4

సేలం-బెంగుళూర్ రైల్వే లైన్ నిర్మాణ సమస్యను పరిశీలించి సాధ్యమనిపిస్తే ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేస్తామని రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడు అన్నారు.

సహారాలో అణ్వస్త్ర ప్రయోగాలు

జనరల్ అసెంబ్లీ రాజకీయ కమిటీ చర్చిస్తుందట

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 4

సహారా ఎడారిలో అణ్వాయుధ పరీక్షలు జరపటానికి సంబంధించిన ఫ్రెంచి ప్రభుత్వ పథకం పై ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ముఖ్య రాజకీయ కమిటీ ఈ రోజు చర్చ జరుపుతుందని నిన్నరాత్రి ప్రకటించారు.

పాక్ ప్రభుత్వానికి అమెరికా రుణం

వాషింగ్‌టన్, నవంబర్ 3

వ్యాపార జెట్ విమాన బలగాన్ని పెంపొందించు కోవటానికిగాను పాక్ ప్రభుత్వానికి అమెరికా నేడు 4,800,000 డాలర్ల రుణాన్ని మంజూరు చేసినది.

వాణిజ్య పట్టభద్రులకు అనుభవైక శిక్షణ

కేంద్ర సలహా సంఘం పరిశీలించ గలదట

హైద్రాబాద్, నవంబర్ 4

దేశంలో వాణిజ్య విద్యా విధానం విషయమై మార్పులు సూచించేందుకు ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ ఐ. కె. ఆర్. వి. రావు అధ్యక్షులుగా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వచ్చే 16, 17 తేదీలలో హైద్రాబాద్‌లో సమావేశం కానున్నది ఈ కమిటీలో శ్రీ యుతులు కుమార్ త్యాయిజీ (హైద్రాబాద్) యస్. యస్. అలీ, బి. యన్. దాస్ గుప్తా (కలకత్తా), జగదీశ్ ప్రసాద్ (బెంగుళూరు), ఎ. దాస్ గుప్తా (ఢిల్లీ) గారలు సభ్యులు. కళాశాలలో వాణిజ్య విద్య పూర్తిచేసిన పట్టభద్రులకు, వివిధ వర్తక వాణిజ్య సంస్థలలో యాజమాన్య పద్ధతులు, వర్తక వ్యాపార నిర్వహణలాంటి విషయాలలో అనుభవైక శిక్షణ ఆవశ్యకత, ప్రయోజనాలను గురించి కమిటీవారు ముఖ్యంగా యీ సమావేశంలో ఆలోచిస్తారు.

హైద్రాబాద్, నవంబర్ 2

నవ్యసాహితీ సమితి నాటక శాఖ వారు కీర్తి శేషులు గోవిందరాజుల సుబ్బారావు గారి మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

ఐసెన్‌హోవర్ విదేశ పర్యటన

వచ్చే నెల భారతదేశం రాక

వాషింగ్‌టన్, నవంబర్ 5

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ వచ్చే నెల భారత దేశంలో పర్యటించటానికి వస్తున్నారు.

ఈ విషయాన్ని ఆయన నిన్నటి దినం పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో అమెరికన్ ప్రదర్శనాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనటానికిగాను ఆ సమయానికి ఢిల్లీలో ఉంటానని ఆయన అన్నారు. వ్యవసాయ ప్రదర్శనం డిసెంబర్ 16 వ తేదీన ప్రారంభమౌతున్నది.

(ఆంధ్ర జనత నిన్ననే ఈ వార్తను క్లుప్తంగా ప్రచురించినది. సం)

ఆసియా దేశాలలో పర్యటించటానికి వెళుతున్న మొట్టమొదటి అమెరికా అధ్యక్షుడు తనే అనే కూడా శ్రీ ఐసెన్‌హోవర్ ఈ సందర్భంలో అన్నారు.

అధ్యక్షుని విదేశ పర్యటన డిసెంబర్ 4వ తేదీన ప్రారంభమౌతున్నది. ఇండియాతోపాటు మొత్తం తొమ్మిది దేశాలలో ఆయన పర్యటిస్తారు.

ఇండియా, పాకిస్తాన్, అఫ్ఘనిస్థాన్, ఇరాక్, గ్రీస్, ఆ తర్వాత ఫ్రాన్స్ దేశాలలో పర్యటించటానికి ముందు శ్రీ ఐసెన్‌హోవర్ మొదట ఇటలీ, టర్కీ దేశాలకు వెళతారు. పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనటానికిగాను డిసెంబర్ 19 వ తేదీ నాటికి ఆయన పారిస్ చేరుకొంటారు. తిరుగు ప్రయాణంలో ఆయన మొరాకో వెళతారు. వ్యవధి అట్టేలేదనీ, మధ్యలో ఎక్కడా ఆట్టే కాలం ఆగడానికి వీలుండదనీ ఆయన అన్నారు.

భారత దేశానికి వెళ్లటం చాలా ఇష్టమనీ, అది తన సంకల్పం అని కూడా శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

రోమ్‌లో ఉన్నప్పుడు పోప్‌ను దర్శిస్తానని కూడా ఆయన అన్నారు.

పర్యటనలో తన వెంట తన కుటుంబంలో వారిని కూడా కొందర్ని తీసుకు వెళ్ళ గలనని ఆశిస్తున్నాననీ, అయితే ప్రయాణం చాలా కష్టతరమైనది గనుక శ్రీమతి ఐసెన్‌హోవర్ రాలేకపోవచ్చనీ ఆయన అన్నారు. వ్యవసాయ ప్రదర్శనం డిసెంబర్ 16 వ తేదీన ప్రారంభమౌతున్నది.

(ఆంధ్ర జనత నిన్ననే ఈ వార్తను క్లుప్తంగా ప్రచురించినది. సం)

ఆసియా దేశాలలో పర్యటించటానికి వెళుతున్న మొట్టమొదటి అమెరికా అధ్యక్షుడు తనే అనే కూడా శ్రీ ఐసెన్ హోవర్ ఈ సందర్భంలో అన్నారు.

అధ్యక్షుని విదేశ పర్యటన డిసెంబర్ 4వ తేదీన ప్రారంభమౌతున్నది. ఇండియాతోపాటు మొత్తం తొమ్మిది దేశాలలో ఆయన పర్యటిస్తారు.

ఇండియా, పాకిస్తాన్, అఫ్ఘనిస్థాన్, ఇరాక్, గ్రీస్, ఆ తర్వాత ఫ్రాన్స్ దేశాలలో పర్యటించటానికి ముందు శ్రీ ఐసెన్ హోవర్ మొదట ఇటలీ, టర్కీ దేశాలకు వెళతారు. పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనటానికిగాను డిసెంబర్ 19 వ తేదీ నాటికి ఆయన పారిస్ చేరుకొంటారు. తిరుగు ప్రయాణంలో ఆయన మొరాకో వెళతారు. వ్యవధి అట్టేలేదనీ, మధ్యలో ఎక్కడా ఆట్టే కాలం ఆగడానికి వీలుండదనీ ఆయన అన్నారు.

భారత దేశానికి వెళ్లటం చాలా ఇష్టమనీ, అది తన సంకల్పం అని కూడా శ్రీ ఐసెన్ హోవర్ అన్నారు.

రోమ్‌లో ఉన్నప్పుడు పోప్‌ను దర్శిస్తానని కూడా ఆయన అన్నారు.

పర్యటనలో తన వెంట తన కుటుంబంలో వారిని కూడా కొందర్ని తీసుకు వెళ్ళ గలనని ఆశిస్తున్నాననీ, అయితే ప్రయాణం చాలా కష్టతరమైనది గనుక శ్రీమతి ఐసెన్‌హోవర్ రాలేకపోవచ్చనీ ఆయన అన్నారు. వ్యవసాయ ప్రదర్శనంలో ఎక్కడైనా విశ్రాంతి తీసుకుంటారా అని ప్రశ్నించగా, తను వెళ్లే దేశాలు చాలా మట్టుకు అన్నీ చలిదేశాలే అనీ, కాకపోతే కరాచీలో గాని, ఢిల్లీలో గాని వాతావరణం బహుశా కాస్త వెచ్చగా ఉండవచ్చునేమో అనీ ఆయన అన్నారు. మొత్తం మీద ఎక్కడో ఒకచోట విశ్రాంతి తీసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి ఎన్నిక

హైద్రాబాద్, నవంబర్ 4

రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మేడిచెల్ నియోజక వర్గం నుంచి పి. సి. సి. ప్రతినిధిగా ఎన్నికైనారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం

హైద్రాబాద్, నవంబర్ 5

కేంద్ర రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం నవంబర్ 7 వ తేదీన హైద్రాబాద్ వస్తున్నారు.

సికింద్రాబాద్ డివిజన్ లోని రైల్వే వర్క్‌షాపు కార్యాలయాలను సందర్శించటమే కాక ఆయన రాష్ట్రంలో రవాణా సమస్యల పై ముఖ్య మంత్రితో చర్చలు జరుపుతారు.

--- మా. వి.

12వ సంయుక్త వారం
వి. శాంతా రామ్ వారి
Hs Rajamani
నవ్ రంగ్
—: టెక్నికలర్ చిత్రం:—
సంధ్య, మహిపాల్, వందన, అగా
ప్రభాత్ హైదరాబాద్ ప్యారడైజ్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 6-15, 9-30
స్త్రీలకు ప్రత్యేక స్థలం ఉన్నది
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.
— అలంకార్ చిత్ర రిలీజ్ —

ప్రతి ఆటకి, థియేటర్లు ప్రేక్షకులతో కిటకిటలాడిపోతున్నాయి
జెమినీ వారి గొప్ప సాంఘిక చిత్రం
పైగామ్
(హిందీ)
దిలీప్‌కుమార్, వైజయంతీమాల, మోతీలాల్, పండరీబాయ్, రాజ్‌కుమార్, జానీవాకర్
జమరుద్ హైద్రాబాద్ నేడు, రేపు, ఎల్లుండి 4 ఆటలు: 12-00, 2-30, 6-15, 9-30
అజంతా సికింద్రాబాద్ 3-00, 6-15, 9-30
జమరుద్ మహల్‌లో మాత్రమే బాల్కనీ తరగతికి ఎడ్వాన్స్ బుకింగ్ కలదు.
[Bahar]

నేడే చూడండి! నేడే చూడండి!!
నయా సంసార్ వారి
చార్ దిల్ చార్ రాహేం
రాజ్‌కపూర్, మీనాకుమారి, అజిత్, నిమ్మీ, షమ్మీకపూర్, కుమ్‌కుమ్, జైరాజ్, అచల, డేవిడ్, అన్వర్ హుస్సేన్, నాజ్, ఇంద్రప్రసాద్. శకుంతల, దేవి శోభ.
రచన, దర్శకత్వం: కె. ఏ. అబ్బాస్ | సంగీతం: అనిల్ బిస్వాస్ | పాటలు: సాహిర్
అశోక్ హైదరాబాద్ | లిబర్టీ హైదరాబాద్ | గుల్జార్ ఎమ్. బీదర్
ఆటల సమయాలు: 3-15, 6-15, 9-30
(Nima) — రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్ —

6 వ దిగ్విజయ సంయుక్త వారం!
సుధాకర్ ఫిల్మ్స్ వారి
వచ్చిన కోడలు నచ్చింది
ఎన్. టి. రామారావు, జమున. రేలంగి, కన్నాంబ, సి. యస్. ఆర్. రాజనాల, సూర్యకాంతం, రీటా.
సాగర్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్
ఆటల సమయములు: 6-00, 9-30. తర్వాత చిత్రం:
మోహన్ నిజామాబాద్ | పూర్ణా విశాఖపట్నం | మార్కండేయ వరంగల్
(Trupix) — చమ్రియా రిలీజ్ —

8 వ దిగ్విజయ సంయుక్త వారం!
ఎన్నిసార్లు చూచినా తనివి తీరని అపూర్వ చిత్రం
ఫిల్మాలయా వారి
దిల్ దేకె దేఖో
నటీనటులు: ఆశాపరేఖ్, షమ్మీకపూర్ ఇత్యాదులు
దర్శకత్వం: నజీర్ హుస్సేన్ | సంగీతం: ఉషా ఖన్నా
ప్యాలెస్ హైద్రాబాద్ | మనోహర్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 3-15, 6-30, 9-45
ఆదివారం నాడు ప్యాలెస్‌లో 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-45
(Trupix) — చిత్రకళా పిక్చర్స్ రిలీజ్ —

10 వ సంయుక్త వారం!!

దీపక్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | రాజరాజేశ్వరి వరంగల్
ఆటల సమయాలు: 2-15, 6-00, 9-50.

వికరువు

శనివారం, నవంబర్ 7, 1959

హైద్రాబాద్ [ఎ]

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 7-15 ద్వారం రమణ కుమారి: వయొలిన్ 8-30 చిన్న పిల్లల కార్యక్రమము, అడవి రాజ్యములో అందాల పోటీ (రూపకం).

మ॥ 1-30 లలిత్ సంగీతం: ఐ. చెల్లాయి 2-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు.

సా॥ 7-15 ఘజల్ (స్టూ. 8.) 7-30 'వందే మాతరమ్' (ప్రసంగము) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 ఆంధ్ర ప్రదేశ్ చేతి పరిశ్రమ, బొమ్మల తయారీ, ఎ. అయిరే: ప్రసంగం. 8-15 గోవిందరావ్ దంతాలే (స్టూ. 8.) 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతం (రికార్డులు) 8-45 సుగమ్ సంగీతం (స్టూ. 8) 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము.

బి

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు.

సా॥ 6-40 పి. సావిత్రీదేవి: లలిత్ సంగీత్ 9-15 హాస్య వల్లరి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-40 భక్తి రంజని: రామదాసు కీర్తనలు 7-15 ద్వారం రమణ కుమారి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ.

మ॥ 1-00 వనితావాణి, కామమ్మ, రచన: ఎస్. రాజ్యలక్ష్మి 1-30 సుగమ్ సంగీత్ (రికార్డులు).

సా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వందే మాతరం, బిపిన్ చంద్రపాల్ వర్ధంతి. ప్రసంగము: కె. పి. మల్లికార్జునుడు 7-40 ఫిల్మ్ సంగీతం (రికార్డులు) 8-00 ద్వారం రమణ కుమారి: వయొలిన్ 8-30 రేడియో వార్తా వాహిని 8-40 సుగమ్ సంగీత్ (రికార్డులు) 9-45 హాస్యవల్లరి, కంఠాభరణం, సీరియల్ నాటిక (రెండవ భాగము) రచన: కీ. శే. పానుగంటి లక్ష్మీ నరసింహారావు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము.

విశాఖపట్నం, నవంబర్ 8

నౌకాధికారుల పిల్లలకోసం కొత్తగా రెండు ఉన్నత పాఠశాలలను ప్రారంభిస్తున్నట్టు వైస్ అడ్మిరల్ కటారి నేడిక్కడ వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం-చిట్ టెండర్ నోటీస్

ఈ క్రింద పేర్కొనబడిన పనికిగాను పబ్లిక్ వర్క్స్ శాఖ యొక్క నమోదైన కంట్రాక్టర్ల నుంచీ— లేదా ప్రసిద్ధ సంస్థల నుంచీ సీలువేసిన టెండర్లు కావలెను:-

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారుగా	కంట్రాక్టు స్వభావం	బయానా ధనం	పనిపూర్తి చేయవలసిన గడువు
1.	ఎస్. సి. సెకెండ్రీ వద్ద వైద్య కళాశాల కొరకు అసెంబ్లీ హాలును నిర్మించుట.	రూ. 1,81,000/-	(కె. 2) పీస్ వర్క్	రూ. 4525/-	12 నెలలు

1. టెండర్లు 26-11-59 తేదీ సా॥ 3-30 గంటల వరకు స్వీకరించబడతాయి.
2. టెండర్లను యీ క్రింద సంతకం చేసిన వారు 26-11-59 తేదీ సా॥ 4 గంటలకు తెరుస్తారు.
3. రేట్ల పట్టిక, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు ఫారము 16-11-59 తేదీ నుంచి 24-11-59 తేదీ వరకు పని రోజులలో ఆఫీసు వేళలలో రూ. 12-24 న.పై. లకు విక్రయించ బడతుంది. ఈ ఖరీదును, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్‌లో డబ్బు డిపాజిటుచేసి పొందిన చలాను రూపంలో చెల్లించ వలెను.
4. పూర్తి పనిని అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన తేదీ లగాయతు 12 నెలలలోపుగా పూర్తి చేయవలెను.
5. తమ అమ్మకపు పన్ను, ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు పొందిన టెండరర్లు మాత్రమే యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు.
6. పని మద్రాసు డిటేల్డ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్స్ ననుసరించి జరుగ వలెను.

(సం.) టి. పిర్నాథ్‌రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, ప. వ. శాఖ, హెడ్‌క్వార్టర్స్ సర్కిల్, హైద్రాబాద్-వర్క్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-చిట్ టెండర్ నోటీస్

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్ల, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైద్రాబాద్ ప్రధాన కార్యస్థానంగా గల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ గారిచే స్వీకరించ బడును.

అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

క్రమ సంఖ్య	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తం	టెండర్ ఫారం వెల	టెండర్ పత్రములు అమ్మకపు తేదీ	టెండర్లు స్వీకరించు తేదీ	టెండర్ల అమ్మకపు తేదీ
1.	నిజామాబాద్ జిల్లాలో మెదక్-బోధన్ రోడ్డు పై మైలు 29/0 నుండి 68/1 వరకు డస్టుపూర్ ఫింగ్ (బ్లాక్ టాపింగ్) పనులు చేయుట.	పూర్తి కంట్రాక్టు	రూ.12,185/-	రూ.12,185/-	12 నెలలు	రూ.24/-	18-11-59 నుంచి 3-12-'59 వరకు 1-12-59
2.	నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ - వర్ని రోడ్డుపై మైలు 1/2 నుండి 19/3 వరకు డస్టు ప్రూఫింగ్ (బ్లాక్ టాపింగ్) పనులు చేయుట.	పూర్తి కంట్రాక్టు	రూ. 5,580/-	రూ. 5,580/-	12 నెలలు	రూ.15-30	16-11-59 నుండి 3-12-'59 వరకు 1-12-59

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతో సహా టెండర్ పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయం నుండి అమ్మకము పన్నుతో సహా రొఖ్ఖంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు పొందవచ్చును.

మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్లు. డి.,
మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్, హైద్రాబాద్.

నగరంలో నేడు

శ్రీ వేమన ఆంధ్ర భాషానిలయంలో (నాంపల్లి) ఆచార్య కుమిగంటి సీతారామయ్య గారి మరణం పట్ల సంతాపం ప్రకటించటానికి శ్రీ చివుకుల అప్పయ్య శాస్త్రి అధ్యక్షతన సభ జరుగుతుంది. శ్రీ దేవులపల్లి రామానుజరావు, డాక్టర్ బి రామరాజు, శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి, శ్రీ మొహమ్మద్ కాశింఖాన్ ప్రభృతులు ప్రసంగిస్తారు.

ఇథియోపియా యువరాజు ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 4

ఇథియోపియా యువరాజు మెరిడాజీ మచ అస్ఫాహోసేన్, యువరాణి మెడ్‌ఫెరిసా వర్క్ నవంబర్ 13 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు భారత దేశంలో పర్యటిస్తారు. 13 వ తేదిన వారు కలకత్తా చేరగలరని తెలుస్తున్నది.

వైద్యాన్ని నేర్చుకోండి

ఇంటివద్ద కూర్చునే, పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డ్ కాలేజీ నుంచి డిప్లొమాను పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

ORIENTAL HOMEOPATHIC COLLEGE (AJH)
JULLUNDUR CITY

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (స్థాపిత) లిమిటెడ్
మద్రాసు-17

ప్రధాని పత్రికా గోష్ఠి

(1 వ పేజీ తరువాయి)

రికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ మాస్కో వెళ్ళనున్నారు. బహుళ శిఖరాగ్ర సమావేశం జరగవచ్చు. యూరప్‌లో, అమెరికాలో సర్వే సర్వత్రా అందరూ ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తి చెప్పాలన్న అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నారు. ఇదంతా మే మే సాధించాం అని నేననటం లేదు. కాని జక్కవైనాలో తప్ప-అలా అనవలసి వస్తున్నందుకు నేను విచారిస్తున్నాను-ప్రపంచమంతటా జరుగుతున్న సంఘటనలు మన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నాయి.

"ప్రచ్ఛన్న యుద్ధానికి స్వస్తి చెప్పి పరస్పరం సన్నిహితం కావాలని రెండు అగ్రదేశాలు (అమెరికా, రష్యా) వాంఛించటం-అలా చేయటానికి ఇంకా ఎన్నో ఆటంకాలున్న మాట వాస్తవమే అయినప్పటికీ-ఈ ఉభయ కూటాల మధ్య సంబంధాలలో ఇలాటి మార్పులు రావటం ఎంతో గొప్ప విషయం. ఇది ఎంతో ఆశాజనకమైన సంఘటన.

"ప్రపంచంలో జరుగుతున్న ఈసంఘటనలన్నిటికీ చైనా, ఇండియా సంబంధాలతో ప్రత్యేక సంబంధమేమీ లేదు. అయినప్పటికీ అసలు సంబంధం లేకపోలేదు. ఐక్యరాజ్యసమితిలోని మొత్తం 82 దేశాలు కలిసి నిరాయుధీకరణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయి. అంటే ఈ సమస్య పట్ల చిన్న, పెద్ద అన్ని దేశాల వైఖరులలో మార్పు వచ్చినదని స్పష్టమౌతుంది. ప్రపంచ దృక్పథంతో చూచినప్పుడు ఇది చాలా గొప్ప విషయం. నిరాయుధీకరణ ప్రపంచ శాంతిని సాధించగల ఏ విషయంతోనైనా మనకు సంబంధం ఉండి తీరుతుంది. చైనా యుద్ధోన్మాదం ప్రదర్శించినా సరే.

"ప్రపంచ వాతావరణంలో వచ్చిన ఈ మార్పుల వల్ల మన ఈ రెండు దేశాలమధ్య విభేదాలపై ప్రత్యక్షంగా ఎలాటి ప్రభావం పడక పోవచ్చు కాని రెండు అగ్రదేశాలు అంగీకారానికి వస్తూన్న సమయంలో ఇతర దేశాలలో మరో మార్గాన్ని త్రొక్కటం కష్టసాధ్యమైన విషయం."

పత్రికల బాధ్యత

ప్రశ్న: ఇంతకుముందు జరిగిన పత్రికా గోష్ఠిలో మీరు చెప్పిన విషయాలను బట్టి ప్రస్తుతం ఆక్రమించుకొని ఉన్న ప్రాంతాలనుంచి చైనాను గెంటివేయటానికి బల ప్రయోగానికి పూనుకోవటం జరగదని, ఇంకా ముందుకు రావటానికి ప్రయత్నిస్తే మాత్రం వారిని నిరోధించటం జరుగుతుందన్న అభిప్రాయం మాకు కల్గినది. ఆ తరువాత లడక్‌లో చైనా మరికొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొన్నది. ఇప్పుడు మీరేమి చేయబోతున్నారు? మనం ఏమీ చేయటం లేదనే అభిప్రాయం కలుగుతున్నది.

శ్రీ నెహ్రూ: నా బాధ అదే. అలాటి అభిప్రాయాన్ని సృష్టిస్తున్నది మీరే (పత్రికల వారు) మీరే ఆ ప్రశ్నకు సమాధానమివ్వండి చూద్దాం.

"ప్రస్తుతానికి మేం దాడి చేయదలచుకోలేదు అని-నేను లాంగ్లూ గురించి చెబుతున్నాను - నేను అన్నానంటే సైనిక పరిభాషలో దాని పై (లాంగ్లూపై) దాడి చేయబోవటం లేదని అన్నాను. అంతే కాని భవిష్యత్తులో ఎన్నడూ కూడా చేయమని నేను చెప్పలేదు. అప్పుడు, ఇప్పుడు, ఇంకెప్పుడైనా కాని, వీలైనంత వరకు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనేదే మా విధానం. అది మా దృఢమైన విధానం, ఆశాశం విరిగి పడ్డా సరే అదే మా విధానం. మనం శాంతియుత వైఖరిని అనుసరిస్తున్నాం. అంత మాత్రాన అవసరమైనప్పుడు సైనిక చర్యలు తీసుకోటానికి మనకున్న అధికారం ఎటూ పోదు."

ఇండియా - టిబెట్ వాణిజ్యం

ఇండియా, టిబెట్‌ల మధ్య వాణిజ్యం ఇటీవలి పరిణామాల దృష్ట్యా తగ్గిందనీ, టిబెట్‌లోని మన వర్తకులు అచ్చటి నిర్బంధాలను సహించ లేక వర్తకాన్ని విరమించి స్వదేశానికి రావడం మంచిదని భావిస్తున్నారనీ ప్రధాని వెల్లడించారు.

ఇండియా, టిబెట్‌ల మధ్య వాణిజ్యానికి సంబంధించినంత వరకు 1954 లో మన దేశానికీ, చైనాకూ మధ్య జరిగిన ఒడంబడిక అమలులో లేనట్టేనని కూడా ఆయన అన్నారు.

అనేక సరకులకు టిబెట్ భారత దేశంపైనే ఆధారపడి ఉన్నదనీ, సైనిక ప్రాధాన్యం కల వస్తువులను ఆదేశానికి వెళ్ళనివ్వడం జరగదనీ కూడా ఆయన అన్నారు.

టిబెట్‌లోని చైనా సైనికులకు మన దేశం నుంచి బియ్యం అందుతున్నాయంటూ ప్రకటించబడిన వార్తలను ఆయన ఖండించారు.

ప్రభుత్వ పరంగా వ్యాపారం

ఆహార పదార్థాల విషయంలో ప్రభుత్వ వాణిజ్యాన్ని ప్రధాని సమర్థించారు. అయితే దీనిని అమలు చేసే ముందు అవసరమైన ప్రారంభపు ఏర్పాట్లు జరగలేదని అంగీకరించారు.

ప్రభుత్వ వాణిజ్యానికి జాతీయ అభివృద్ధి మండలిని తాను ఒప్పించడం జరగలేదనీ, ఆ నిర్ణయాన్ని మండలి స్వయంగానే చేసిందనీ అన్నారు.

మంచీ-చెడూ

ఆచారాల విషయంలో తనకు నమ్మకం లేకపోయినా మంచి పనుల వల్ల మంచి ఫలితాలు సిద్ధిస్తాయని తాను విశ్వసిస్తానని శ్రీ నెహ్రూ అన్నారు.

"మత విషయికాలైన ఆచారాలలో నాకు విశ్వాసం లేదని నేను అనేక సార్లు స్పష్టం చేశాను. మతం పట్ల నాకున్న అభిప్రాయం ఏమిటో నాకే తెలియదు. భౌతిక, రసాయనిక శాస్త్రాలలో కొన్ని సిద్ధాంతాలున్నట్లుగానే మంచీ, చెడూకు సంబంధించిన కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయని నా విశ్వాసం. చెడ్డ పనులు, ఆలస్యంగానో, త్వరలోనో చెడ్డ ఫలితాలను ఇచ్చి తీరతాయి. అల్లాగే మంచి పనులు మంచి ఫలితాలను ఇచ్చి తీరతాయి. అయితే ఈ ఫలితం ఏరూపంలో ఉంటుందో నేను నిశ్చయంగా చెప్పలేను. కాని అది మాత్రం ప్రకృతి సిద్ధాంతమని మాత్రం చెప్పగలను" అన్నారు శ్రీ నెహ్రూ.

గృహనిర్మాణ బోర్డు

(1 వ పేజీ తరువాయి)

ఎప్పుడు ముందంజ వేస్తూనే ఉందనీ, 50 సంవత్సరాలకు పూర్వమే అప్పటి ప్రభుత్వం శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పర్యవేక్షణ క్రింద నగరంలో గృహనిర్మాణానికి ఒక పథకాన్ని తయారు చేయించిందని వెల్లడించారు. ఆర్థికంగా బాగా వెనుకబడి ఉన్న వారికి కూడా అందుబాటులో ఉండేటట్లు అప్పటి ప్రభుత్వం కొన్ని ఇళ్ళను నిర్మించిందనీ, ఈ నాటికీ నెలకు 0-18-0 అద్దె ఇచ్చేవారు ఉన్నారం టే ఆశ్చర్యంగా ఉంటుందనీ ఆయన వెల్లడించారు.

హైద్రాబాద్ ఆదర్శంగా నూ, దేశానికి రెండవ రాజధానిగానూ వర్ణింపబడుతున్నదనీ, రాష్ట్రపతి ఏటా కొద్ది రోజులు ఇచ్చటి రాష్ట్రపతి నిలయంలో లాంఛనంగా ఉంటారనీ ఆయన అన్నారు. ఢిల్లీ నుంచి కొన్ని కార్యాలయాలను ఇతర చోట్లకు తరలింపడానికి కేంద్రం నిర్ణయించుకున్నప్పుడు వానిని హైద్రాబాద్‌లో స్థాపించాలని శ్రీ మెహిదీ సూచించారు.

కె. సి. రెడ్డి వివరణ

(మొదటి పేజీ తరువాయి)

పేటల అభివృద్ధి పథకాలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ లక్ష్యంతోనే స్థల సేకరణకూ, ఆ స్థలాన్ని బాగుచేయడానికీ 290 లక్షల ఖర్చుతో వివిధ పథకాలను అమలు చేయని రాష్ట్రాలను కోరామనీ, తృతీయ ప్రణాళికలో 15 కోట్ల రూపాయలను ఈ పథకాలకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉండవలసిందిగా కూడా రాష్ట్రాలకు సూచించామనీ ఆయన అన్నారు. తృతీయ ప్రణాళికలో ఈ పథకాలను అమలు చెయ్యడానికి ఎక్కువ ధనం లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భీమా కార్పొరేషన్ అప్పు

మధ్యతరగతి ఆదాయాలు కలవారికి ఇళ్ళను నిర్మించి ఇచ్చే పథకాలకు గాను జీవిత భీమా సంస్థ ఇచ్చే అప్పును 8 కోట్ల నుంచి 525 లక్షల రూపాయలకు పెంచిందనీ, తక్కువ ఆదాయాలు కలవారికి అద్దెకు ఇళ్ళు నిర్మించి ఇచ్చే పథకాలకు ఇచ్చే అప్పును కోటి రూపాయల నుంచి 175 లక్షలకు పెంచిందనీ శ్రీ రెడ్డి వెల్లడించారు. ఈ సమాచారం అప్పుడే తనకు అందిందని కూడా శ్రీ రెడ్డి వెల్లడించారు. జీవిత భీమా సంస్థ కార్యక్రమాలకు ఎక్కువగా అప్పులను ఇచ్చేటట్లు ఒప్పించడం సాధ్యమేనని, మురికి పేటల అభివృద్ధికి ప్రభుత్వం తీవ్ర కృషి చేస్తుందని ఆయన అన్నారు.

మురికిపేటల నిర్మూలన పథకాల క్రింద ఇచ్చే అదనపు సబ్సిడీ సౌకర్యాలను జంటనగరాలకు కూడా అనువర్తింపచెయ్యాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ పఠాన్ చేసిన సూచనను ప్రస్తావించి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించే ఏ పథకానైనా కేంద్రం సానుభూతితో పరిశీలించి సహాయం చేయగలదని శ్రీ రెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం మురికి పేటల నిర్మూలన పథకం క్రింద బొంబాయి, కలకత్తా, మద్రాసు, అహమ్మదాబాద్, కాన్పూర్, ఢిల్లీ పట్టణాలకు అదనపు సబ్సిడీ ఇవ్వబడుతున్నది.

కాశిమ్ క్షేమం

లండన్, నవంబర్ 5

నెల రోజుల క్రితం హత్యా ప్రయత్నం నుంచి బతికి బైటపడిన ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ కాశిమ్ ప్రస్తుతం లుకొంటున్నాడనీ, ఇప్పుడిక కొద్దిపాటి చికిత్స మాత్రమే అవసరమనీ బాగ్దాద్ రేడియో ప్రకటించినది.

త్వరలో మా రాబోయే చిత్రాన్ని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము!

రౌతు పిక్చర్స్ వారి

నిత్యకల్యాణం పచ్చతోరణం

తెలుగు

నటీనటులు: కృష్ణకుమారి, హేమలత, సంధ్య, సూర్యకాంతం, చలం, సి. ఎస్. ఆర్. రమణారెడ్డి, కె. వి. యస్. శర్మ.

జ్ఞాపకముంచుకోండి: ఇది ఉదయశ్రీ ద్వారా విడుదలౌతుంది.

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

"ఈ చిత్రం అసాధారణమైనది" - నగరంలో ఏ మారుమూల విన్నా ఈ ప్రశంస నందుకుంటున్నది



కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం, ఆదోని లక్ష్మి, హరినాథ్

★ తలత్ మహమూద్ మొదటిసారిగా తెలుగు పాటలు పాడిన చిత్రం ★

రాహత్ మహల్ హైద్రాబాద్ — రామా వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

త్వరలో: చిత్ర - సికింద్రాబాద్

తర్వాత చిత్రం: మోహన్ - నిజామాబాద్

- ఉదయశ్రీ రిలీజ్ -

నేడు మధ్యాహ్నం 12-45 గంటలకు రాయల్ టాకీస్‌లో బ్రహ్మాండమైన విడుదల!

— మనోరంజకమైన సంగీతంతో ఉత్తమమైన వినోదాన్నిచ్చే భావగర్భితమైన చిత్రం —

ఈగల్ ఫిలిమ్స్ వారి

* ఉజాలా *

నటీనటులు: మాలాసిన్హా, పద్మిణీకపూర్, రాజ్‌కుమార్, లీలా చిట్నీస్, రమేష్‌సిన్హా, కుంకుమ్, ధూమల్

★

దర్శకత్వం: నరేష్ సైగల్

సంగీతం: శంకర్ జైకిషన్

పాటలు: హసరత్, శైలేంద్ర

రాయల్ హైదరాబాద్ — నేడు, రేపు, ఎల్లుండి 4 ఆటలు: 12-45, 3-30, 6-30, 9-30

అలంకార్ సికిందరాబాద్ — నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30; ఎల్లుండి 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

కృష్ణా హైదరాబాద్ — నేడు, రేపు, ఎల్లుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Tenia) — మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ —

★ నేడు మధ్యాహ్నం 3 గంటలకు బ్రహ్మాండమైన విడుదల! ★

సాహిణీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

బండరాముడు

వినోదాన్ని, విజ్ఞానాన్ని తీసుకుని జంట నగరాలకు వచ్చేశాడు

దర్శకత్వం: పి. పుల్లయ్య ★ సంగీతం: దక్షిణామూర్తి

ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రాజేశ్వరి (కొత్త నటి), రమణారెడ్డి, పేకేటి, చదలవాడ, కోటేశ్వరరావు, చేలంగి.

కమల్ - హైద్రాబాద్ ★ చిత్ర - సికింద్రాబాద్ ★ లక్ష్మి - వరంగల్

(Nima) — 6, 7, 8 తేదీలలో ఆటల సమయాలు: 3-00, 6-00, 9-30 — పూర్ణా రిలీజ్ —

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukarramjahi Road, Hyderabad